# ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



**కల్లూరుపట్టణం/జనవరి012(జర్నలిస్ట్ వార్త)**:కల్లూరు పట్టణ కేంద్రం లో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు లక్కినేని కృష్ణ,ఏనుగు సత్యంబాబు, యాసా శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వయనాడ్ పార్లమెంటు సభ్యురాలు ప్రియాంక గాంధీ జన్మదినం సందర్భంగా పట్టణ కేంద్రంలోని మెయిన్ రోడ్ అంబెడ్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి ప్రజలకు,కార్యకర్తలకు పంచిపెట్టా మన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ఏనుగు సత్యం బాబు, యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహ రావు,యాసా శ్రీకాంత్, పెద్దబోయిన శ్రీను, కుంచాలా గురవయ్య, ధరవత్ మోహన్, రాజబోయినా శ్రీను, తోట సుబ్బారావు, భైర్ల కాంతారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.